క్లుప్తంగా

వైభవంగా జనార్దన స్వామి కల్యాణం



పూజలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

కందుకూరు: శ్రీజనార్దన స్వామి కల్యాణ మహోత్సవం దివంగత రామగిరి భ్రమరాంబ, సుబ్బారావు కల్యాణ మండపంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రావుల కొల్లు బ్రహ్మానందం, ఈఓ బైరాగి చౌదరి, అర్చకులు కలిసి ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామగిరి వెంకటకృష్ణ, శంకర ప్రసాద్, మల్లికార్జున, విద్యాశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, కొండూరి వసంత రావు, దివి లింగయ్య నాయుడు, దామా వెంకటేశ్వర్లు, ముప్పవరపు కిషోర్, గేరా మనోహర్, పబ్బిసెట్టి శివ, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మాలకొండ హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, పర్యవేక్షిస్తున్న అధికారులు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం 11 వారాల హుండి లెక్కింపు శుక్రవారం ఉదయం కొండ మీద ఉన్న కల్యాణ మండపంలో నిర్వహించారని ఆలయ ఈఓ కేబీ శ్రీనివాసరావు తెలిపారు. హుండీ లెక్కింపులో భాగంగా రూ.1,03,02,637 ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు. బంగారం 260 గ్రాములు, వెండి 2 కేజీలు 370 గ్రాములు వచ్చినట్లు చెప్పారు. విదేశీ కరెన్సీ రూపంలో అమెరికన్ డాలర్లు 43, యూఏఈ డాలర్లు 200, ఆస్ట్రేలియన్ డాలర్లు 20 వచ్చినట్లు చెప్పారు. కందుకూరు జనార్దన్ స్వామి ఆలయ అధికారి వై. బైరాగి, కావలి డీఎస్పీ రామచంద్ర, వలేటివారిపాలెం ఎస్సై మహేంద్రనాయక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.20 వేలు ఆర్థిక సాయం



కట్టా శ్రీనివాసుల దంపతులకు నగదు అందజేస్తున్న స్నేహ ట్రస్టు సభ్యులు

గుడ్లూరు: మండలంలోని చెమిడిదిపాడు గ్రామానికి చెందిన కట్టా శ్రీనివాసులుకు అతని స్నేహితులు స్నేహ ట్రస్టు తరపున రూ.20 వేలు శుక్రవారం అందజేశారు. 1988 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహ ట్రస్టుగా ఏర్పడ్డారు. ఎన్ఆర్ఐ కోర్సిపాటి మధుసూదన్ రెడ్డి ఇవ్వగా కాపులూరి శ్రీనివాసులు, పోకా చిరంజీవి వారికి అందజేశారు. షేక్ రసూల్ బాషా, గుండ్లపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సత్యదేవునికి పూజలు



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

పామూరు: శ్రీ సత్యనారాయణస్వామివారి జన్మదినమైన శ్రావణ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక శ్రీ సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో సత్యనారాయణస్వామి వారికి అర్చకులు యస్.సాయికుమార్ ప్రత్యేక పూజలు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు మెంటా బాలరాఘవులు, దరిశి కాశీశ్వరరావు, సాల్లేటి శ్రీనివాసులు, యేల్చూరి రాధాక్రిష్ణమూర్తి, గోష్ఠ దయాసాగర్, కోట నరసింహారావు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

జరుగుమల్లి: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని కామేపల్లి గ్రామంలో పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను ఆలయ అర్చకుడు శ్రీనివాస శర్మ ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం, సహస్ర నామార్చన చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈఓ రావెళ్ల శివశంకర్, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గృహ సారథులు బాధ్యతగా పని చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: గృహ సారథులు మరింత బాధ్యతగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక మూడో సచివాలయంలో శుక్రవారం సచివాలయ స్థాయి గృహ సారథులు, జీసీఎస్ బీమా నమోదు శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గృహ సారథులు ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటిలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. వార్డులోని ప్రతి గృహంలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధి గూర్చి క్షేత్ర స్థాయిలో వివరించాలన్నారు. కనిగిరి కొండపై తిరిగి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురేద్దాం అని పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, జేసీఎస్ చైర్మన్ వేల్పుల వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కౌన్సిలర్లు దేవరాజ్, రామనబోయిన శ్రీను, అబ్రహం లింకన్, జానీ, పండ్ల ఖాదర్, కంటు గురవయ్య, భవనం కృష్ణారెడ్డి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల ప్రకారం రోడ్డు ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రామాపురం, కొత్తపల్లె, అగ్రహారం గ్రామస్తులు

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ రికార్డుల ప్రకారం తమ గ్రామాలకు చెందిన రోడ్డ ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని రామాపురం, అగ్రహారం, కొత్తపల్లె గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ షేక్ నాగూర్ మీరాకు వినతి పత్రం అందజేశారు. రామాపురం నుంచి గాంధీనగర్ ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు, అక్కడి నుంచి ముండ్లపాడు కొండవరకు రోడ్డు ఉంది. దీనికి సంబంధించి గతంలో బీడు భూమిలో సర్వేనంబర్ 133/2, 140/2లో కొంత భాగం రోడ్డు కోసం స్థలం విడగొట్టారు. కాగా కృష్ణాజిల్లా నిమ్మకూరుకు చెందిన వారు ఆప్రాంతంలో 75 ఎకరాలు పొలంకొని ఎర్రచందనం మొక్కలు నాటారు. ఈసందర్భంగా రోడ్డు స్థలం వదలి మొక్కలు నాటుకోమని గ్రామస్తులు చెప్పినా వినకుండా మొక్కలు నాటారు. ప్రస్తుతం చెట్లకు యజమాని ప్రహరీ నిర్మాణం చేపడుతూ.. రోడ్డు వద్ద గేట్ ఏర్పాటు చేస్తానని చెప్పాడని ఫిర్యాదు చేశారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తహసీల్దార్ విషయాన్ని తోట యజమానితో చర్చించారు. సర్వేయర్ గురుబ్రహ్మం, రాఘవులు, వీఆర్వో శ్రీను చీర్లదిన్నె లక్ష్మీనారాయణ, గాధంశెట్టి లక్ష్మీనరసయ్య, ఆశం పెదబాలిరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మాచవరం పీహెచ్‌సీ తనిఖీ



నిర్మాణంలో ఉన్న హెల్త్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ



గుడ్లూరు పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ పెంచలయ్య

కందుకూరు రూరల్: మాచవరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశా వర్కర్లతో జరుగుతున్న సమావేశంలో పాల్గొని సూచనలు,సలహాలు ఇచ్చారు. అదే విధంగా కొండముడుసుపాలెంలో ఎంపీపీ ఇంటూరి సుశీలచే ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అదే విధంగా పట్టణంలోని జనార్దనకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ పరిశీలించారు. కోటారెడ్డినగర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాన్ని సందర్శించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రియంవద, వైద్యులు ప్రమోద్, మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతి, అర్బన్ వైద్యులు బ్యూలగ్రేస్, స్టెల్లా కారుణ్య ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

గుడ్లూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలకు వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సకాలంలో వైద్యసేవలు అందించాన్నారు. వైద్యాధికారి మారుతీరావు, వైద్యసిబ్బంది ఉన్నారు.

మణిపూర్ ఘటన సిగ్గు చేటు



ఉలవపాడులో ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ఉలవపాడు: మణిపూర్ ఘటన దేశంలోని మహిళలు సిగ్గుతో తల దించుకునేలా ఉందని ఉలవపాడు ఐసీడీయస్ ప్రాజెక్టు సీడీపీఓ విజయకుమారి అన్నారు. శుక్రవారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి ఘటనలు దేశంలో పునరావృతం కాకుండా చూడాలన్నారు. సీఐటీయూ నాయకులు కుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు అవుతున్నా మహిళల పై హింసాకాండ జరగడం బాధాకరమన్నారు. మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. సూపర్‌వైజర్లు అంజమ్మ, కామేశ్వరి, నాగలక్ష్మి, రాధ, నీలాంబరి, సీఐటీయూ నాయకులు ఇందిరావతి, లతారెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అడ్డుకోండి



హనుమంతునిపాడు: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌బీసీసీ కోఆర్డినేట్ కిరణ్

హనుమంతునిపాడు: బాల్య వివాహాలు జరగకుండా ఆపి బాలల హక్కులు కాపాడాలని జిల్లా ఎస్‌బీసీసీ కోఆర్డినేటర్ కిరణ్ అన్నారు. శుక్రవారం ముప్పళ్లపాడులో బాల్య వివాహాలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సదస్సులో మాట్లాడారు. ఎస్పీ మలికా గర్గ్ దేశాల మేకు జిల్లా ఎస్‌బీ సీసీ సెల్, మండల న్యాయ సేవా ధికారి సంస్థ ఆధ్వర్యంలో వక్తలు పలు విషయాలపై సూచనలు చేశారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఎస్‌బీసీసీ జిల్లా సభ్యులు, పారా లీగల్ వలంటీర్, గుడ్ హెల్ప్ సంస్థ సభ్యులు ఎం. రమేష్‌బాబు, అంగన్ వాడీ కార్యకర్త సుజాత, ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో పేదలందరికీ కార్పొరేట్ వైద్యం



అనకర్లపూడిలో దంతం ములయ్యను పరామర్శిస్తున్న డాక్టర్ యాదాల అశోక్‌బాబు

కొండపి: రాష్ట్రంలో పేదలందదరికీ కార్పొరేట్ వైద్యం అందించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారి డాక్టర్ యాదాల అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని అనకర్లపూడి గ్రామంలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించుకున్న దంతం ముసలయ్యను శుక్రవారం పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్‌బాబు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడంపై లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. రోగికి ఓపీ దగ్గర నుంచి ఉచిత వైద్యం అందించడమే కాకుండా, ఇంటికి వచ్చేటపుడు రవాణా చార్జీలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విశ్రాంతి సమయంలో సైతం వైఎస్సార్ ఆసరా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకం



కందులూరులో రైతులకు కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని కందులూరు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ కమిటి ఆధ్వర్యంలో ఎస్సీ రైతులకు ప్రధామ మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ పథకంలో శుక్రువారం రూ.10 వేల విలువైన కిట్లను సర్పంచి ఈశ్వరమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్‌లో పీఎం, డీఎస్ విత్తనాలను, సీట్ కిట్, కిచెన్ కిట్స్, లింగాకార బుట్టలు, డ్రమ్ములు, పట్టలు అందిస్తారన్నారు. ఉప్పలపాటి రామరాజు, మన్నం వెంకయ్య, యు.సత్యనారాయణరాజు, దాసయ్య, ఆనంద్ ఐసీఆర్పీలు సుజాత, మరియమ్మ, హరిత, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి



మాట్లాడుతున్న పీడీ రవికుమార్, ఎంపీపీ, జెడ్పీటీసీ, డీఎల్‌డీఓలు

కనిగిరి రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి, ప్రతి అర్హుడికీ అందజేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ అన్నారు. డీఆర్‌డీఏ, వైఎస్సార్ కేపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ ఆఫీసులో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. యజమాని అకస్మాత్తుగా సహజమరణం, లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే వైఎస్సార్ బీమా సెల్ లాగిన్‌లో 7 రోజుల్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. డీఎల్ డీఓ టీవీఎస్ సాయికుమార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీడీఓలు జీవీబీ మల్లి కార్జునరావు, జి. కృష్ణాకుమారి, డీపీఎం, వైకేపీ అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలించాలి



నందనవనంలో ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

హనుమంతునిపాడు: ఓటర్ల జాబితాను బూత్ లెవల్ అధికారులు పరిశీలన నిష్పక్ష పాతంగా నిర్వహించాలని తహసీల్దార్ ఎస్.హరిబాబు అన్నారు. శుక్రవారం నందనవనం, వేములపాడు, హనుమంతాపురం గ్రామాల్లో ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఆగస్టు 21వ తేదీ లోపు పూర్తి చేసి జాబితాను అందజేయాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయండి

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: పాకల గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించినట్లు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గ్రామానికి చేసిన అభివృద్ధిని చూసి సర్పంచ్ ఉప ఎన్నికలో తమ పార్టీ మద్దతుదారును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాకల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వరికూటి మాట్లాడారు. పాకల గ్రామంలో సంక్షేమ పథకాలకు ఇప్పటి వరకు రూ.17.34 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.7.67 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సిమెంటు రోడ్లు, తారురోడ్లు, మురుగు కాల్వలు, పక్కా భవనాలు నిర్మించినట్లు తెలిపారు. 1,586 మందికి వృద్ధాప్య పింఛన్లు, 938 మందికి అమ్మ ఒడి పథకం నగదు, 694 మందికి వైఎస్సార్ చేయూత, ఆరుగురికి కాపునేస్తం, 114 మందికి ఈబీసీ, 66 మందికి వాహనమిత్ర, 34 మందికి జగనన్న చేదోడు, 263 మందికి విద్యాదీవెన, 1700 మందికి రైతు భరోసా, 1,159 మందికి మత్స్యకార భరోసా, 12 మందికి వైఎస్సార్ బీమా, 9 మందికి కళ్యాణమిత్ర, 236 గ్రూపులకు వైఎస్సార్ ఆసరా, సున్న వడ్డీ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో దోచుకో దాచుకో సూత్రాన్ని పాటించి ప్రజలను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు స్కాలర్‌షిప్ అందజేత



విద్యార్థినులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న కెనరా బ్యాంకు మేనేజర్

టంగుటూరు: కెనరా బ్యాంకు విద్యా జ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థినులకు స్కాలర్‌షిప్ అందజేస్తోందని ఆ బ్యాంకు టంగుటూరు శాఖ మేనేజర్ క్రాంతికుమార్ తెలిపారు. శుక్రువారం ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5, 6, 7వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులకు రూ.2500, 8, 9, 10వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులకు రూ. 5 వేల చొప్పున రీజినల్ మేనేజర్ శశిధర్ ఆదేశాల మేరకు స్కాలర్‌షిప్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వాకా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు డి.శ్రీధర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రికార్డులు పరిశీలించిన ఎమ్మెల్యే

గుడ్లూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని కర్లపాలెం గ్రామానికి సంబంధించిన భూముల రికార్డులను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా కర్లపాలెం గ్రామానికి చెందిన భూములు పోర్టు పరిధిలోకి పోతున్నందున రైతులకు ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ కింద నష్టపరిహారం చెల్లించడానికి ప్రైవేటు, ప్రభుత్వ భూములు ఎన్నెన్ని ఎకరాలు న్నాయో ఆర్ఎస్ఆర్, 1బి, అడంగల్ రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ స్వూనారాయణ సింగ్ వీఆర్వోలున్నారు.

మంచి నీటి సరఫరాలో నాణ్యత పాటించాలి



పాలేరు వాగులో నీటి బావిని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు

టంగుటూరు: మంచి నీటి సరఫరాలో నాణ్యత పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు పేర్కొన్నారు. టంగుటూరు వద్ద పాలేరు వాగులో నీటి బావిని శుక్రవారం పరిశీలించారు. మంచి నీటి సరఫరా తీరు, క్లోరినేషన్ చేస్తున్న విధానం, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచుల పర్యవేక్షణపై ఆరా తీశారు. పారిశుధ్య కమిటీలు చురుకుగా పనిచేసి ప్రజల మంచి నీటి అవసరాలు తీర్చాలని ఈఈ సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ నరసింహారావు, ఏఈ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

అంకమ్మ తల్లి దేవాలయానికి విరాళాలు



నగదును అందజేస్తున్న దాతలు

కందుకూరు: అంకమ్మతల్లి దేవస్థానం పునఃనిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేశారు. శ్రీరామగిరి శంకర్ ప్రసాద్, అపర్ణ, మల్లికార్జున, ఉషారాణి దంపతులు రూ. 50,116 ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం ఇచ్చారు. కొచ్చెర్ల ప్రసాద్-మాధవి రూ. 5116 అందజేశారు. కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కొడాలి కోటేశ్వరరావు, ఈఓ బైరాగి చౌదరి, ఆర్.వెంకటేశ్వర్లున్నారు.

నేడు వార్డు సభ్యుని ఉప ఎన్నిక

ఉలవపాడు: మండల పరిధిలోని ఆత్మకూరు పంచాయతీ 5 వ వార్డు సభ్యుని ఉప ఎన్నిక శనివారం జరుగుతుందని ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు.

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామ పంచాయతీ 6వ వార్డు ఉపఎన్నకకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎన్నికల అధికారి సయ్యద్ ఇసాక్‌లు తెలిపారు. ఆర్వో సయ్యద్ ఇసాక్, ఎస్సై పి.అనిల్‌కుమార్‌తో కలిసి పోలింగ్ కేంద్రం వద్ద వసతులను పర్యవేక్షించారు. తోడేటి రఘురాములు, నారిశెట్టి వెంకటయ్య, యనమల వెంకట నాగరాజు, షేక్.గౌస్, షేక్.నాయబ్‌రసూల్ బరిలో ఉన్నారు.

నేడే గుంటుపల్లి పోలింగ్

పీసీపల్లి: మండల పరిధిలో ఖాళీగా ఉన్న పెదఅలవలపాడు, పెదయిర్లపాడు, గుంటుపల్లి వార్డులకు పోలింగ్ జరగాల్సి ఉండగా పెదఅలవలపాడు, పెదయిర్లపాడులకు ఒకటి చొప్పున నామినేషన్ రావడంతో ఏకగ్రీవమయ్యాయి. గుంటుపల్లికి శనివారం నిర్వహిస్తామని ఎంపీడీఓ ఆర్. శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

హనుమంతునిపాడు: మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకొని పెంచాలని ఎంఈఓ (టూ) ఎస్ .రమణయ్య అన్నారు. శుక్రవారం వసుదకు వందన కార్యక్రమంలో భాగంగా మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 30 కొబ్బరి మొక్కలు నాటారు. ఏపీఓ కె.వెంకటేశ్వర్లు, హెచ్ఎం శ్రీనివాసులు, సర్పంచ్ పి.రత్నలు, ఉపాధ్యాయులు డి.బాస్కరెడ్డి, మర్రి మోషే, దద్దాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

లైబ్రేరియన్‌కు సత్కారం

ఉలవపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్స్ అధ్యాపకుడిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్వతంత్ర దినోత్సవంలో భాగంగా ఉత్తమ లైబ్రేరియన్‌గా ఉలవపాడ జూనియర్ కళాశాల లైబ్రేరియన్ బైరాపట్నం హనుమంతరావు కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఉలవపాడు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిలానీ బాషా తన సిబ్బందితో కలిసి ఆయనను సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ-క్రాప్ నమోదుతో రైతులకు మేలు

జరుగుమల్లి: రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకుంటే పంట నష్టపరిహారం, రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా, పీఎమ్ కిసాన్ పథకాలు వర్తిస్తాయని ఏఓ యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎడ్లూరపాడు గ్రామంలో జామాయిల్ తోట వద్ద పంట నమోదు కార్యక్రమాన్ని ఏఓ శుక్రవారం పరిశీలించారు. రైతులు పంటలు సాగు చేసిన 15 రోజుల్లోగా ఈ-క్రాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

బాధ్యతాయుతంగా పని చేయాలి



తనిఖీ చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: చిన్నారులకు బాధ్యతాయుతంగా పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందజేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్‌గఫార్ అన్నారు. చింతలపాలెం అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలను చైర్మన్ గఫార్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఎండీఎం నిర్వాహకులు పలు సూచనలు చేశారు. కౌన్సిలర్ దేవరాజ్, అంగన్‌వాడీ కార్యకర్త, ఉపాధ్యాయులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ కూలర్ పంపిణీ

పీసీపల్లి: మండల పరిధిలోని దివాకరపల్లి ప్రభుత్వ పాఠశాలకు నేరేడుపల్లికి చెందిన చవడం రవి రూ.10వేలు విలువ చేసే వాటర్ కూలర్ అందజేశారు. ఎంఈఓ ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ కూలర్ అందజేయడం ఆనందంగా ఉందన్నారు. హెచ్ఎం సీఎం అరుణ, ఉపాధ్యాయుని శ్రీవేణి, సీఆర్పీ వెంగళరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ బుజ్జమ్మ , గ్రామస్తులు సుదర్శనం, ఏడుకొండలు, పాఠశాల చైర్మన్ మల్లిఖార్జున పాల్గొన్నారు.